"నవ వసంత శోభ" - సామూహిక సంరంభం: JUNE 7, 1986
"A Spring Festival" - Variety Entertainment. See P. 5

# TELUGU JYOTHI

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

A LITERARY MAGAZINE FROM THE TELUGU FINEARTS SOCIETY



నీ దృగంచలాల
వెన్నెల సాగరాలు పొంగి
పోటెత్తి ఘోషించు
నా మౌనమ్ముతో భాషించు
నా వలపు కౌగిలి నాదిగి నీవున్న వేళ
నీ నిట్టూర్పులో
పూల తుఫాను రేగి
హోరెత్తి సాగు
నా ధ్యాన తీరమ్ము నూగు
ప్రేయసీ ! ప్రేయసీ !!
నీలో ప్రశాంతి నవ్వె
నాలో మదన ప్రళయమ్ము కాల్దువ్వె
మనసు తప్ప
మేను లేదు నాకు !!

— శ్రీ ఆచార్య తిరుమల
'స్వప్న వీణ' నుండి

**************************************************************************************

TFAS
c/o Dr. R.K. JONNADA
77 Hillcrest Avenue
MORRISTOWN, NJ 07960

Bulk Rate
US Postage
PAID
Permit #55
Somerset, NJ

TO:

ADDRESS CORRECTION REQUESTED

MAY 1986

# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాంస్కృతిక పత్రిక

****************************
సంపుటి: 3 మే '86 సంచిక 5.
****************************

**The Telugu Fine Arts Society, Inc.**

(A Not for Profit Corporation)

తెలుగు కళాసమితి

77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

Board of Trustees
1986 - 1988

*President*
Dr. Rama K. Jonnada
(201)267-1764

*Vice President*
Mr. Ram Ammanamanchi
(718)565-7543

*Secretary*
Dr. V. Rajarao Bandaru
(201)821-4268

*Treasurer*
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

Committee Chairpersons

*Cultural*
Mr. Chintalapati S. Sastri
(201)390-4037

*Educational*
Mr. Sankararao Polepalli
(201)445-3279

*Literary*
Dr. K. V. Rao
(718)886-4647

*Philonthrophic*
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

*Social*
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098

*Editor*
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876

We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.

అట్టమీది బొమ్మ:
"EMBLEM:
MAHESH SALADI
ELMHURST, NY

## మా మాట

ఉగాది జరుపుకున్నాం. అందరూ బాగుందన్నారు. మైక్రోఫోను ఇబ్బందులు వచ్చాయి. ముమ్ముందు యిటువంటివి రాకుండా పాటుపడుదాం. మీ యందరి సహాయమూ కావాలి. సుమారు 49 మంది కళాకారులు పాల్గొన్న కార్యక్రమం ఇదొక్కటేనేమో! ప్రథమంగా న్యూయార్కులో వసంత వేళ సందర్భంగా కార్యక్రమాన్ని జూన్ 7న నిర్వహించబోతున్నాం. అందరూ రండి. క్రొత్త క్రొత్త కళాకారులు పాల్గొంటున్నారు. ఒక ముఖ్య విషయం. WE WILL BE GETTING TAX-EXEMPT STATUS FOR OUR SOCIETY SHORTLY. WE WILL INFORM YOU AS SOON AS IT IS CONFIRMED.

జూలై/ఆగష్టులలో వన విహార కార్యక్రమమును జరుపవలెనను కొంటున్నాం. మీ అభిప్రాయములు కావాలి. అందరూ సభ్యత్వమును స్వీకరించమని మరోసారి కోరుతున్నాను. మీ సలహాలను తప్పక అందజేయండి.

సెలవు.

—... రామకృష్ణ జొన్నాడ

-Kd

## విషయసూచిక ..........INDEX:

1. మా మాట ........ 2
2. జోరల కథ ... అంగర శ్రీదేవి ........ 3
3. ఓ ట్రిప్పు కథ .... మంత్రవాది మహేశ్వర్ ........ 4
4. వసంత శోభ ........ 5
5. శోభనాయుడు ........ 6
6. స్వాంతమే ... భండారు పర్వతాలరావు ........ 6
7. ప్రేమ జ్యోతి .... స్వప్న ........ 6
8. ANNOUNCEMENTS ........ 7
9. అద్దం .. కథ ... శివల జగన్నాథరావు ........ 8,9
10. BRAIN TEASERS-7 .. Babu S. Bongaru ........ 10
11. TWENTY QUESTIONS ... KV RAO ........ 11
12. స్వేచ్ఛ .. కథ .. దీర్ఘాశి విజయభాస్కర్ ........ 12,13
13. గాయాల గ్రంథాలయం .. మైత్రేయ ........ 13
14. భారతంలో చిన్న కథలు .. ప్రయాగ రామకృష్ణ ........ 14
15. HINDU MARRIAGE ... VENKAT KANUMALLA ........ 15
16. [illegible] ........ 16
17. రిఫ్లెక్షన్స్ ... కవిత ... పీయస్సీ మురళి ........ 17
18. Film సైడ్ లైట్స్ .... వివేక్ ........ 18
19. Family wealth Builder ... MR. DAMA ........ 19
20. కరణం పోలేరు .. కథ ... తరణి రమారత్న ........ 20,21
21. ప్రగతి బాటలో .. కవిత ... కనకారావ్ పలాది ........ 21
........ 22
22. FINANCIAL STATEMENT ........ 23
23. TELUGU JYOTHI EXPENSES ........ 24
24. అనాకటం తలబిన ... విజయ కుమారి ........ 24
25. సగటు లక్ష్మణం .... విపంచి ........ 25
26. పాశ్చాత్య మేలులో ఉత్తగాళ్లు .. రాధికాశాస్త్రి ........ 26
27. క్షణికం ... నాగమల్లి ........ 26
28. ట్రిక్ ... ఎస్.బి. మురళీధర్ ........ 26
29. మానవుడా! మల్లాది రామకృష్ణశాస్త్రి ........ 27
30. NEWS ........ 28
31. ANSWERS TO BRAINTEASERS ........ 28
32. ANSWER TO LAST MONTH'S QUESTION ........ 28
33. Algebraic Comedy: Venkata Dikshitulu Andavolu ........ 29
34. ANSWERS TO 20 QUESTIONS ........ 29
35. Question of the month ........ 29
36. Our stars ........ 29
37. సర్వాంతర్యామి ... పి. పాపారెడ్డి ........ 30
38. GUINNESS RECORD ........ 31
39. LIFE MEMBERS

ADVERTISERS: Jewel India - 3; Dama - 4; Bank of India - 5; Ali - 6; Flushing carpet - 7; STATE BANK - 9; LAXMI - 10; Neelka corals - 10; B&A - 11; Century 21 - 13; RK VIDEO - 14; Paul Rajan - 14; Ramesh sakaria - 16; URD - 16; Sharmana - 17; Krishna vengaty - 17; GORTI - 21; Indian Bazar - 22; Kamala - 23; Forth Marketing - 24; Dalaguru - 25; Radhika - 25; Coral & Jade - 27; Gudavalli - 28; Kolluri - 30; N. Sethia 31; Air - India - 32

**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

# చీరల కథ

—అంగర శ్రీదేవి

చీర అనేది పూర్తిగా మన భారతీయుల సృష్టి. ఇప్పుడున్న మన చీర యీ రూపం సంతరించుకోడానికి కొన్ని శతాబ్దాల కాలం పట్టింది. ప్రాచీన భారత దేశంలో మొలవరకే పరిమితమైన చీరను స్త్రీ పురుషులిరువురూ గోచి పద్ధతిలో ధరించేవారు. ఇది క్రీస్తు పూర్వపు సంగతి.

ముస్లిం స్త్రీలు భారత దేశానికి వచ్చిన తరువాతనే మనవారికి చీరల పట్ల, ఆచ్ఛాదన పట్ల. ఒక అవగాహన ఏర్పడిందని చరిత్రకారుల వాదన. ఆ తరువాతి కాలంలో యువతులు చీరలో కొంత భాగాన్ని స్తనాచ్ఛాదనగా ఉపయోగించేవారు. క్రీస్తు పూర్వం వంద సంవత్సరం క్రీస్తుశకం మూడువందల సంవత్సరం వరకు గల మధ్యకాలంలో చీరను కట్టడంలో దక్షిణ భారత దేశ స్త్రీలు ఎంతో ముందంజ వేశారు. ఒక విధంగా చెప్పాలంటే యీ కాలం నించే చీరల ఫాషన్ మొదలయిందన్న మాట.



ఆ తరువాత చాలా కాలానికి తప్ప రవికెలు జాకెట్లు వాడుకలోనికి రాలేదు. పదవ శతాబ్దిలో దేశమంతటా కూడా స్త్రీలు శహాప్పహాఫాషన్‌తో చీరలు కట్టుకునే వారట. పేష్యా మ్యూజియంలో వున్న హారతిదేవి అనే దేవత విగ్రహం గాంధార శిల్పకళతో చెక్కబడి కచ్చపుయ పద్ధతిలో చీరతో కనిపిస్తుంది. అజంతా కుడ్య చిత్రాలు గోచిపోసి కట్టిన చీరలో దర్శనమిస్తాయి. చోళి జాకెట్లు కానరావు. ఏమైనా ప్రాచీన భారత సంప్రదాయం సమగ్రంగా రూపు దిద్దుకున్న నాటికే చీరలు కూడా తయారయాయి. ప్రస్తుతం మన చీరలు భారత దేశ వనితల జాతీయ దుస్తులుగా అలరారుతున్నాయి. ●

Please Patronize Our Advertisers ~ SFHY.


Jewels India Inc.,
at SAM & RAJ
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372



The Trendsetters in diamond & gold Jewellery

24 KT. BANGLES
CHAINS & KARA BARS & COINS
22 KT. JEWELRY
CORAL, JADE, PEARLS, ETC.
Gold $20.00/oz. over the London Closing Rates

All merchandise sold will even be guaranteed & approved in India by
Jewels de paragon
BANGALORE-560 001.
In case of any problem, just tell us and we will make good your loss even after your return from India.

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED

Tuesday Holiday

We Trust & Respect Your Word

Why Go Somewhere Else & Settle For Less?
BUY THE BEST

## ఓ 'టైపు' కథ

టైపు నేర్చుకోవడమంటే చాలా మందికి షోకుగా మారిపోయింది. నిజానికి టైపు నేర్చుకోవడానికేనని శ్రద్ధగా వెళ్ళే వాళ్ళు ఎంతమంది అంటే చెప్పడమనేది ముందు తరగతి వాడికి వుద్యోగమొచ్చినంత కష్టం. అమ్మాయిలకు, అబ్బాయిలకు మీటింగు ప్లేసులు ఈ ఇన్‌స్టిట్యూట్‌లు. ఒక అబ్బాయి నిముషానికి ఎన్ని వర్డ్స్ టైపుచేసినా వారంలో ఓ అమ్మాయితో 'లైను' కలుపుతాడు. పెళ్ళిళ్ళ పేరయ్యలు ఎక్కడెక్కడో తిరగనవసరం లేదు. ఇక్కడ తిష్టవేస్తే చాలు బోలెడంత గిరాకీ.

అనగనగా ఓ టైప్ రైటింగ్ యిన్‌స్టిట్యూట్. పేరు ఏదైతేనేంగానీ కాలనీకి చివరన వుంది. ఏ అవర్లో చూసినా ఇన్‌స్టిట్యూట్ నిండుగా వుంటుంది. అంటే కళకళలాడుతుందన్నమాట. కలర్‌ఫుల్‌గా వుంటుందన్నమాట. ఇక్కడ రెండుచిత్రాలు గోచరిస్తాయి. ఒకటి: ప్రతి అవర్లోనూ ముగ్గురు అమ్మాయిలకి తక్కువ వుండరు. రెండు: అందులోంచి రిజల్ట్ లేకపోయినా చేరే వాళ్ళ సంఖ్య పెరుగుతూనే వుంటుంది.

ఓ రోజున ఇన్‌స్టిట్యూట్‌లో మెకానిజమ్ గురించి క్లాసు తీసుకుంటున్నాడు ఇన్‌స్ట్రక్టర్ పరీక్షలు దగ్గర పడుతున్నాయని.

"మనం ఈ టైపు–షార్ట్‌హాండ్ చేసేటప్పుడు ముఖ్యమైనది తప్పుల్లేకుండా చేయడం" అన్నాడు ఇన్‌స్ట్రక్టర్.

"మరి స్పీడు విషయం" అన్నాడు రోజుకో డ్రస్సు వేసుకుని ఫోజుల కరువును సృష్టించిన రాజు అనే స్టూడెంట్.

అతను అలా అడగ్గానే, అమ్మాయిల చూపుల బాణాలు, అబ్బాయిల కోపాల తూటాలు విసిరారు.

"పోయిన ఏడాదిలో ఒక్క మార్నింగ్ బాచ్‌లోంచే ఆరుగురి పెళ్ళిళ్ళు ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి అయ్యాయి" అన్నాడెంతో సీరియస్‌గా టేబుల్ మీదుండే పేపర్ వెయిట్‌ను వర్టీ కొట్టిస్తూ.

అంతా అమాయకుల్లా అయిపోయి ఆశ్చర్యంగా చూస్తున్నారు.

— మంత్రవాది మహేశ్వర్




Aroused in the early morning by the din of garbage collectors at work, the lady of the house remembered she had forgotten to put out the garbage the night before.

With her hair bunched up in curlers, her face laden with cold cream and dressed in a frowzy bathrobe, she leaned out the window and sleepily called to the men below: "Am I too late for the garbage?"

"No, ma'am," replied the collector. "Hop right in."

An executive, trying to impress a client, flipped the intercom key and ordered his secretary: "Miss Primrose, get my broker on the phone."

Came the pert response: "Which one, stock or pawn?"




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

**Northwestern Mutual Life®**
**The Quiet Company®**

Satisfied with your IRA Return? NML ONE FUND a mixture of Stocks, Bonds and Money Market portfolios earned 22.5% in 1985, 69.4% in 4 years.

When is your C.D. maturing next?

Instead of renewing at 7 to 10% Taxable Interest consider NML Single Premium Taxdeferred Annuity and earn over 10%. Invest 10,000 today and get over

| | | |
|---|---|---|
| 15300 | in 5 | years |
| 25400 | 10 | years |
| 42000 | 15 | years |
| 69100 | 20 | years |

1) Your money available to you anytime tax free
2) Bonus Life Insurance between 60,000 and 150,000.

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

I R A, KEOUGH, and Deffered Annuities
Deductable Business Expense policies
Personal Disability Income Insurance
Life Insurance paid up in 6 to 9 years
Corporate/Partnership Pension plans
Corporate/Partnership Buy-Sell plans

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

తెలుగు కళాసమితి
సమర్పించు
# నవ వసంత శోభ

శనివారం, జూన్ 7, 1986; 5-7:30 PM వరకు
ఈ సామూహిక సంరంభంలో
శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచన "భజంత్రీలు"
హాస్యనాటిక, నార్త్ జెర్సీ తెలుగు స్కూలు వారిచే
"బూరెలమూకుడు" పిల్లల నాటిక, వేణువు,
అకార్డియన్, గిటార్, ఆర్గాన్, తబలా మున్నగు వాయి
ద్య గోష్ఠి, లలిత సంగీత కార్యక్రమము, విందు
భోజనము మున్నగునవి. వినూత్న కళా
కారుల చే. ఇంపైన కార్యక్రమము. తప్పక
రండి.
ముఖ్యాతిథి: ప్రముఖ చిత్రకారులు పద్మశ్రీ కృష్ణారెడ్డి
DONATION: MEMBERS: $4; NON-MEMBERS: $5
children under 5 free

THE TELUGU FINE ARTS SOCIETY
PRESENTS
" a refreshing spring festival "

saturday, JUNE 7, 1986; 5-7.30 P.'
This stupendous entertainment includes

a Bhamidipati Radhakrishna creation "BHAJANTREELU"- a comical play;by the Morristown Telugu School,"BOORELA-MOOKUDU" Childrens Play, An Orchestra with FLUTE, ACCORDION, GUITAR, ORGAN, TABLA, LIGHT MUSIC and A SUMPTUOUS DINNER, All are new talents hidden in our midst. Don't miss this fabulous entertainment.

Chief Guest: Well-Known Artist
PADMASRI KRISHNA REDDY.

Donation: Members $4; Non-members $5
Children under five free

AT I.S. 237, RACHEL CARSON INTERMEDIATE SCHOOL, 46-21, COLDEN STREET, FLUSHING, NEW YORK.

On Long Island Expressway East take MAIN STREET exit. Make left at the light. After 1 mile make right on to Elder Street after Booth memorial Medical Center. Make a right onto Colden Street. Find School on the left. (Colden St. is parallel to Kissena Blvd.)
On LIE West take Main Street exit and make a right onto main street and follow the above directions: FOR FURTHER INFORMATION: Mr. Ammanamanchi (718) 565-7543; Mr. Dama (718) 762-7173; Dr. Jonnada (201) 267-1764; Mr. Sastry (201) 390-4037


We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

# Bank of India

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

◇ **Checking and Savings Accounts (at New York Branch)**

◇ **Certificates of Deposit including Euro dollar deposits**

◇ **Remittance Facilities**

◇ **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326



కుమారి శోభానాయుడు

**TELUGU FINE ARTS SOCIETY,**
**T A N A FOUNDATION AND**
**THE HINDU TEMPLE SOCIETY**

*JOINTLY SPONSOR*

*INTENSIVE KUCHIPUDI DANCE*
*TRAINING LESSONS*
*By the most famous disciple of*
*Dr.VEMPATI CHINNA SATYAM*

Natyasiromani, Natyachudamani,
**KUMARI K.SOBHA NAIDU B.A.,**
*Principal,Kuchipudi Art Academy, HYDERABAD*

FROM
JULY 7th. 1986 to AUGUST 1st. 1986
( Monday thro' Friday Classes )
IN
HINDU TEMPLE SOCIETY AUDITORIUM
45-57 BOWNE STREET, FLUSHING,N.Y.11355

FOR MORE INFORMATION PLEASE CALL:-
*Hindu Temple Office — ( 718 ) 961-1199*
*Dr.K.V.RAO M.D., — ( 718 ) 886-4647*
*Dr.R.K.JONNADA — ( 201 ) 267-1764*
*Mr.C.S.SASTRY — ( 201 ) 390-4037*



## సొంతమే....

ఆసొంతం యిది వారి
సొంత రచనే నండి!
ఆంగ్ల మూలం మీ కంట
పడిందాకానే లెండి!
—భండారు పర్వతాలరావు

## ప్రేమజ్యోతి

నా మదిలో మెదిలే నీ రూపానికి,
ప్రేమానుబంధాలనే గుడికట్టి,
నిన్నే దేవతగా ఆరాధిస్తున్నా!
నాలోని అభిమానురాగాల్ని
మమతానుబంధాల ప్రమిదలో
వెలిగిస్తున్నా జ్వాల!
అదే నా ప్రేమజ్వాల!!
ఆ జ్వాలే నా దివ్యజ్యోతి
కావాలి మనకదే మధురస్మృతి!! —'స్వప్న'


**718-899-5959** **OPEN SEVEN DAYS A WEEK**

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**
**MAIL ORDERS EXECUTED PROMPTLY**
BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

## శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమం

మే 17, 1986, శనివారం, మధ్యాహ్నం రెండు గంటల నుండి 6 గంటల వరకు న్యూయార్కు హిందూ దేవాలయములో శ్రీ దామా వెంకయ్య (718) 762-7173 గారిచే సత్యనారాయణ పూజ జరుగుతున్నది. ఆ కార్యక్రమములో సత్యనారాయణ వ్రతకథ ఇంగ్లీషులో పిల్లలకర్థమయ్యేటట్లు చెప్పబడును (5-6 PM). అందరూ విచ్చేసి స్వామి ప్రసాదమును స్వీకరించవలసిందిగా శ్రీ వెంకయ్య గారు కోరుచున్నారు. వివరములకు ఆయనను సంప్రదించండి.

## కర్ణాటక సంగీత గాత్ర కచ్చేరీ MAY 11, 1986; 2 PM

MOUNTAIN LAKES PUBLIC LIBRARY, MORRIS AVE. & ELM STREETS, MOUNTAIN LAKES, N. J.
గాత్రం: శ్రీమతి కౌతా సీమంతిని; వయొలిన్: శ్రీ మణి; మృదంగం: శ్రీ సతీష్. వివరములకు: (201) 334-4586; (201) 285-9718.

287 N take exit 39 Mountain Lakes/Intervale Road exit. Turn left. Pass the traffic light and keep to the right and join Midvale Rd. Turn right on to Midvale Rd. Make a right turn onto Morris Avenue. Turn right onto Elm Rd to the Library.

46 W turn right onto 202 N. At the 2nd light make a left onto Intervale Rd. Keep to the right and join Midvale Rd. Right onto Morris Ave. Right onto Elm Rd. to the Library.

RESOLUTION OF THE GENERAL BODY VOTED ON APRIL 12, 1986.

IT HAS BEEN RESOLVED BY A MAJORITY VOTE OF THE GENERAL BODY ON APRIL 12, 1986 THAT " THE PERMANENT POST OF THE EDITOR OF THE TELUGU JYOTHI MAGAZINE HAS BEEN ASSIGNED TO DR. KIDAMBI RAGHUNATH AND THAT HE CHOOSE THE EDITORIAL BOARD."
.. THE TELUGU FINE ARTS SOCIETY.

TFAS WILL PUBLISH A TELEPHONE DIRECTORY OF ITS MEMBERS BY NOVEMBER '86. IT WILL BE MADE AVAILABLE TO ALL ITS MEMBERS

*We request your contributions to telugu jyothi. It could be articles of interest, achievements of yourself and near and dear ones, Births, Housebreaking ceremonies. We would like you to share your ideas with us. This way we can combinedly grow with mutual help and co-operation. Please also let us know how we could be assistance to you.*
TFAS.


WITH BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

(TWO CONVENIENT LOCATIONS)

| | |
|---|---|
| 36-51 MAIN STREET<br>FLUSHING, NEWYORK<br>353-5000 | 160-34 NORTHERN BLVD.<br>FLUSHING, NEWYORK<br>353-3400 |

Monday-Friday 9.30a.m.-9.00p.m.
Saturday 9.30a.m.-6.00p.m.
Sunday 11.00 a.m.-5.00 p.m.

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

LARGE COMPLETE INVENTORY IN STOCK
BIGELOW, DOWNS, MOHAWK, MASLAND
ARMSTRONG, TARKETT, MANNINGTON, LINOLEUMS
AND MANY OTHER NAME BRANDS

LARGE SELECTION OF NAME BRAND ITEMS
SPECIAL SALE ITEMS EVERY WEEK

WE ACCEPT VISA, MASTER CARD AND AMERICAN EXPRESS CARD

10% REDUCTION WHEN YOU BRING THIS AD.

మనవి: ఈ సంచికలో 1985 ఉగాది సందర్భమున నిర్వహించిన కథల పోటీ కథలు ముగుస్తాయి. వచ్చే నెల నుండి 1986 బహుమతి కథలను ప్రచురిస్తాము. మన మందరము సముకూడి ఆంధ్ర జ్యోతి ఎడిటర్ పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారిచే ఎన్నుకొనబడిన ఈ కథల పోటీకి మీ యందరి సహాయం లభిస్తుందని ఆశిస్తాం.
తె.క.స.

**తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1985 మినీకథల పోటీలో రు.100/-లు బహుమతి పొందిన రచన**

# అద్దం

శివల జగన్నాథరావు



"ఒరే పంతులూ!"

"ఏం బావా?"

"చొక్కా వేసుకోరా!"

"ఏం?"

బావ బ్రహ్మానందం విసుగ్గా "నేను చెప్పిన పని చెయ్యి! ఇదిగో! నీ కోసం పలకా, బలపం కొన్నాను! పద! బడిలో వేస్తానివాళ! చాలా మంచి రోజివాళ!"

అక్క వేపు చూసేడు పంతులు. బడి పేరెత్తితే అతనికి ఎంతో విచారంగా వుంది. "అడ్డగాడిదలా ఇలా ఎన్నాళ్ళుంటావురా? అప్పుడే ఆరేళ్ళు వెళ్ళిపోతున్నాయి! చదువు లేకపోతే పైసాకి పనికి రావోరే! వెళ్ళెళ్ళు బడికి!" అని దెబ్బలాడింది అక్క పంకజం.

పంతులు పట్టుమని పదిరోజులు కూడా ఆ యేడాది బడికి వెళ్ళలేదు. ఇంట్లో దెబ్బలాడ్తారని పలక పట్టుకు పెద్దేరి తోవలో చెరువు గట్టు దగ్గరా, మామిడి తోట లోనూ గడిపేసేవాడు. అసలు విషయం తెలిసి బావ పంతుల్ని తన్నేడు. ఒకటో క్లాసు మూడేళ్ళు అలా చదివేడు. యింక విసుగు పుట్టి చదువు వాడికి రాదని నిశ్చయించు కున్నారు అక్క, బావ.

"అమ్మా, నాన్నా లేరని, వీణ్ణి ముద్దుగా పెంచితే, ఇలా బడుద్దాయి అయిపోయేడేవిటండీ?" అని పంకజం వాపోయింది.

పంతులుకి చదవమని చెప్పకుండా, మిగతా ఏ పని చెప్పినా చేస్తాడు. ఇంట్లో నీళ్ళన్నీ పడతాడు. బజారుపన్లు చేస్తాడు. మిల్లుకి వెళ్ళి పిళ్ళు అవీ ఆడించుకొస్తాడు. అక్క పిల్లల్ని ఆడిస్తాడు. వాళ్ళు పెద్దాళ్ళవుతుంటే, వాళ్ళని బళ్ళకి దిగబెట్టాడు.

బ్రహ్మానందం పంతుల్ని తనకి బాగా తెల్సిన పురోహితుడు రామశాస్త్రి దగ్గర అప్పగించేడు. ఆయన మంత్రాలు నేర్పుతానన్నాడు. పంతులు ఎన్నాళ్ళయినా ఒక్క మంత్రం పలకక పోయే సరికి, ఆయన ఇలా కాదని, వేరే పని అప్ప గించేడు పంతులుకి.

ఎక్కడైనా తద్దినం తగిలితే, తన వెంట పంతుల్ని భోక్తగా తీసుకువెళ్ళసాగాడు రామశాస్త్రి. భోక్తకి భోజనం చేయడం వస్తే చాలు, మంత్రం అక్కర్లేదు.

ఉపనయనాలలో 'సందిమోహం' అనే తంతు వుంది. ముగ్గురు బ్రహ్మచారులయిన కుర్రవాళ్ళకి సందిమోహం వంట వడ్డించి, వాళ్ళతో వటువు, అతని అక్క చెల్లెళ్ళు కలిసి కూర్చుని భోజనం చేస్తారు. సందిమోహం తంతులో భోంచేసే ముగ్గురు బ్రహ్మచారులలో పంతులు ఒకడు.

పంతులుకి వయసు వచ్చింది. ఏపుగా పెరిగాడు. ఈ మధ్య దానాలు కూడా పడుతున్నాడు. ఎవరికయినా శని పడితే, శనిని వదిలించుకోందికి అందుకు సంబంధించిన దానం ఇస్తే పంతులు ఏమీ అభ్యంతరం చెప్పక, చక్కగా ఆ దానం స్వీకరిస్తున్నాడు. అలాంటి దానాలు పట్టేందుకు సాధారణంగా చాలా మంది రారు. పంతులందుకు వెరవడు, వెనుదీయడు.

సరస్వతి కటాక్షించక పోయినా, లక్ష్మి పంతులుని అంతోయింతో అనుగ్రహించిందిలే అని అక్కా, బావా అక్కడి మట్టుకు సంతృప్తి చెందేరు.

* * *

పంతులుకి ఒక పెళ్ళి సమ్మంధం వచ్చింది. బ్రహ్మానందం, పంకజం అమ్మాయిని చూసి, పంతులుకి అనుకూలంగా వుందని ఒప్పుకున్నారు. వరం నల్లగా, పొట్టిగా వుంటుంది. ఆ పిల్లకి చదువేంలేదు. అయితే వంటలు వండడంలో గొప్ప ప్రావీణ్యం వుంది. అనేక శుభ కార్యాలలో వరం వండి, ఆ పెళ్ళి వాళ్ళని మెప్పించింది. ఎలా చూసినా పంతులుకి వరం సరిగ్గానే నచ్చింది. పెళ్ళయిపోయింది.

* * *

అందరి పిల్లలూ సరిగ్గా నడవలేని వయసులో వీరభద్రుడు పరిగెత్తేడు. మాటలు సరేసరి. ఇన్నీ అన్నీ కావు. వాడి చురుకుదనం చూసి పంతులు, వరం ఎంతో పొంగిపోయేరు.

"ఒసే వరం! మనవాడిని బళ్ళో వేసేద్దావే! అప్పుడే నాలుగేళ్ళు వెళ్ళిపోయేయి కదా? యింత చురుకయిన



## స్వపరిచయం

నివాసం విశాఖపట్నం, డాబాతోటలో. వయసు 35 సంవత్సరాలు. 1966 నుంచీ ఇప్పటిదాకా అన్ని పత్రికలలో మూడొందలకి పైగా రచనలు వచ్చాయి. ఆంధ్రపత్రికలో 'పచ్చతోరణం' కథకు, ఆంధ్ర భూమిలో 'కిరీటం' కథకు, జ్యోతి మంత్లీలో 'భాను' నవలకు బహుమతులు వచ్చాయి. ఉద్యోగమూ, సద్యోగమూ రచనే.

—శివల జగన్నాధరావు

వెధవాయి ఎందుకు చదవడూ?" అన్నాడు పంతులు.

"నేనూ అదే చెప్దామనుకుంటున్నానండీ! నాకు మన వీరభద్రాన్ని చూస్తే చాలా సంతోషంగా వుంది! పోనీ లెండి! మీకు రాకపోయినా, మీ కొడుకయినా బాగా చదువుకుని, మంచి వుద్యోగం చేస్తాడ్లెండి!" అంది వరం, కొడుకు తల నివురుతూ.

వాళ్ళిద్దరికీ కొడుకు అప్పుడే క్లాసులన్నీ గబగబా చదివేస్తున్నట్టూ, అన్ని క్లాసుల్లో ఫస్టుగా ప్యాసవుతూన్నట్టూ, అలా అలా పెద్ద చదువుకి వెళ్ళినట్టూ, ఆ తరువాత చక్కటి పెద్ద వుద్యోగం సంపాదించి దాబుగా, దర్జాగా దొరబాబుకి మల్లే తిరుగాడుతున్నట్టూ వూహాలు కలిగేయి.

రాత్రుళ్ళుకూడా అవే కలలు!

నిద్రలో పంతులు గర్వంగా నవ్వుకునేవాడు.

వరం మురిపెంగా కొడుకుని స్పృశించేది.

పోనీలే! తమకి చదువు లేదనే చింత లేదు. అది వరకు మనసులో ఏమూలనో, తమకి విద్య అబ్బలేదనీ, అందువలన గొప్ప జీవితం ఏర్పడలేదనీ విచారం దాగి వుండేది! ఇప్పుడు ఆ విచారం లేదు!!

పంతులు కొడుకుని ముస్తాబు చేసి, పలక, పుస్తకం చేత పట్టించి బడికి తీసుకు వెళ్ళాడు. ఆ తరవాత పంతులు తన పని మీద బయటికి వెళ్ళిపోయాడు. అతను వచ్చేసరికి వీరభద్రుడు ఏడుస్తున్నాడు. కంగారు పడి అడిగితే భార్య చెప్పింది, కొడుకు బడిలో పిల్లల్తో పోట్లాడి పలక విరగ్గొట్టుకునీ, పుస్తకం చింపుకునీ తిరిగి వచ్చేడు! ఏడాది గడిచింది కాని, వీరభద్రుడికి అ ఆలు సరిగ్గా దిద్దటం పట్టుబడలేదు.

* * *

వీరభద్రుడు తండ్రి అంత పొడుగయ్యేడు పద్దెనిమిదేళ్ళకి. తల్లి వెనకాలే వుండి వంటలు వండడంలో ప్రావీణ్యం సంపాదించేడు. తండ్రి వెనకాల వెళ్ళి దానాలు పడుతున్నాడు. భోక్త భోజనం, నందిమొహం భోజనం చక్కగా చేసి వస్తున్నాడు.

ఆవాళ వీరభద్రుడు తను సంపాదించిన సంభావనలు తల్లికి ఇచ్చేడు. తమలపాకులు, వక్కపొడి, వాటితో రూపాయినోట్లు కొన్ని, ఇంకా ఒక చిన్న పాత్రతో నూనె, కొన్ని నువ్వులు, వగయిరా...

వరం సావిట్లో అద్దం ఎదురుగా నిలబడివున్నదప్పుడు. ఆమె పక్కన వీరభద్రుడు వున్నాడు. ఒక వయిపు చాప మీద నడుం వాల్చి పడుకున్నాడు పంతులు.

ముగ్గురూ ఆ అద్దంలో కనిపిస్తున్నారు.

ముగ్గురినీ చూసుకున్నది వరం అందులో.

భర్తని, తనని ఒకసారి చూసుకుని కొడుకు వైపు చూసింది. తామిద్దరూ వాడిలో ఆ అద్దంలో లాగా కనిపిస్తున్నారు!!

TAX-EXEMPT STATUS FOR TFAS IS FORTH-COMING — TFAS.


# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## BRAIN TEASERS - 7

Dr. Babu S. Bangaru
Roslyn, New York.

1. Robert is riding a bicycle on a road that can be divided into 4 parts of equal length the first part he pedelled at 10 mph, the second part up the slope at 5 mph and the third down the slope at 30 mph and the last at 15 mph. What was his average speed?
2. Arrive at 20 in nine different ways using any arithmatic symbols and using only 1's on the first line, 2's on the second and so on, using only 9's on the 9th line. On any one line you can use the given digit upto six times only.

   1s ---------------------- =20
   2s ---------------------- =20
   3s ---------------------- =20
   4s ---------------------- =20
   5s ---------------------- =20
   6s ---------------------- =20
   7s ---------------------- =20
   8s ---------------------- =20
   9s ---------------------- =20
3. A total of 15 students met at an international conference, from Africa, Asia, Europe, and America. there is at least one student from each continent; America and Asia, together sent in 6 students, Asia and Europe sent in a total of 7. Which continent has sent 4 students? (Each continent sent in a different number of students.)
4. It takes 5 seconds for the wall clock to strike six. How long does it take to strike twelve?
5. Add Arithmatic symbols between the 4's to make every equation true.

   4 4 4 4 = 3
   4 4 4 4 = 6
   4 4 4 4 = 7
   4 4 4 4 = 8
   4 4 4 4 = 24
   4 4 4 4 = 28
   4 4 4 4 = 32
   4 4 4 4 = 48
6. There are seven coins. Five have the same weight; two are slightly higher but equal in weight. Using a balance of two pans, how many weightings are necessary to tell which are the two heavy coins?
7. Tom rented a car to drive to a city 100 miles away. He stopped halfway and picked a friend who rode with him the last 50 miles. Tom on his way back, dropped his friend where he had picked him up and returned to where he had started. Car rental was $24. How much should Tom be paid by his friend, if they were to share the expenses equitably?

( BY POPULAR DEMAND THE ANSWERS TO THE BRAIN TEASERS WILL BE IN THE SAME ISSUE) See Page 28.......................)

**LAKSHMI PALACE**
HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.
WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M
(201) 227-3564

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

**NEETHA CORALS**
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL. 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

Youth Forum                                                    K.V. Rao

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions; some tricky, some easy, some thought-provoking. Answers are provided elsewhere in this issue. Readers are requested to contribute to this forum. - Editor.

1. Name the top three debtor countries.
2. Which states are the highest and lowest users of gasoline in the USA?
3. "The Fruitbowl of the USA" is located in what state?
4. The world's largest continuous aerial tramway is located in what state?
5. Wichita, Kansas, is the world's leading producer of what?
6. What state in the USA is knowna s the land of 10,000 lakes?
7. Which is the world's biggest sized newspaper?
8. How many varieties of Dahlia ( flower plant ) are available?
9. Which is the only color of Dahlia not available in the world's yet?
10. What is "Reverse Brain Drain"?
11. Apart from Mcdonalds and Burger King, which is the leading national fast food chain Store in USA?
12. What is the last name of the royal family in Britain?
13. Who is the first baseball player who got $100,000 a year contract?
14. Who wrote the famous book, "The Other Side of The Moon" and about whom?
15. The world's first subway train system started where and when?
16. What is the official address of Grand Central Station, Manhattan and how many clocks are there in that station?
17. Which is the greatest single aircraft disaster in terms of deaths?
18. AAA stands for Automobile Association of America, What does AAAA stand for?
19. Where is the largest nuclear power plant in USA?
20. Which is the largest underwater tunnel in USA for vehicular traffic?

....... (Answers on Page No.29)

**OUR COMPLIMENTS**

**TO**

**B & A SECURITIES CORPORATION**

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor
An American Express Company
AMERICAN EXPRESS

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1985 మినీకథల పోటీలో రు.100/-లు బహుమతి పొందిన రచన

# స్వేచ్ఛ

దీర్ఘాశి విజయభాస్కర్

"ఆడదానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉండి తీరాలి-నామాట ఒక్కటి కూడా మీరు వినడం లేదు. పైగా బయటకు వెళ్ళకూడదని ఆంక్షలు విధిస్తున్నారు-!" అప్పటికి అరగంట నుండి అరుస్తోంది సావిత్రి.

"నేను ఆంక్షలు విధించడం లేదు, మన ఆర్థిక స్తోమతను బట్టి నీ బయటి వ్యాపకాలు తగ్గించు కోమంటున్నాను. వాళ్ళందరితో స్నేహాలు మనకవవసరం అంటున్నాను." అన్నాడు రామారావు.

"నేను స్నేహం చేస్తున్నది అల్లాటప్పాలతో కాదు. నేను మహిళామండలి సభ్యురాలనైన తర్వాత హైయ్యర్ సర్కిల్‌లో మీకెంత విలువ పెరిగింది! పెద్ద కాంట్రాక్టర్లు, ఆఫీసర్ల భార్యలతో నాకెంతో స్నేహముంది. అది నేను సంపాదించు కున్నాను గాని మీ ఉద్యోగం వల్ల నాకొచ్చినది కాదు."

ఒక స్త్రీ ఇంకో స్త్రీతో స్నేహం చేయడానికి ముఖ్యంగా రెండు కారణాలు వుంటాయి. ఒకటి ఆమె అందం. రెండు ఆమె యొక్క శరీరం మీది ఆభరణాలు. సావిత్రి ఒక లెక్చరర్ భార్య. అయినా ఆమె యొక్క అసాధారణ అందం పెద్ద పెద్ద వాళ్ళ భార్యలతో ఆమెకు పరిచయాన్ని ప్రసాదించింది.

పడక కుర్చీలో కూర్చుని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు రామారావు. సావిత్రి మళ్ళీ మొదలు పెట్టింది. "మహిళా మండలి లో నేను చేరిన తర్వాత కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నట్టు అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ మధ్య ఇంటింటికి వెళ్ళి వరకట్న సమస్య గురించి ఉపన్యాసాలిచ్చాం. ఆర్థిక స్వాతంత్ర్యం, పురుషులతో అన్ని విషయాల్లో సమానత్వమూ లేని స్త్రీల జీవితాలు బాగుపర్చడానికే మేమంతా కలిసి కట్టుగా పనిచేస్తున్నాం."

"మీ మండలి, దాని నిర్వాకంతో నాకు పనిలేదు. నాజీతం తప్ప నాకింకో ఆదాయం లేదు. నా రాబడితో మన సంసారాన్ని గుట్టుగా లాక్కురాగలను గాని, నీవు చేస్తున్న సంఘసేవను మాత్రం ప్రోత్సహించ లేను." అన్నాడు రామారావు.

"సంఘసేవ, సంఘసేవ అని ప్రతీసారి మీరు హేళన చేయనవసరం లేదు. మేము చేస్తున్నది సంఘసేవే గాని డొనేషన్లు కలెక్టు చేసి వాటావేసుకోవడం లేదు. మనందరిలో అతి నిరాడంబరంగా బ్రతుకుతూ సంఘసేవ చేస్తున్న వ్యక్తి సావిత్రి అని నాగురించి అందరితో గొప్పగా చెప్పింది, మా మండలి ప్రెసిడెంటు. ఆ మాత్రం సహృదయత గూడా మీలో లేదు."

"నీవు వాస్తవాన్ని గుర్తించడం లేదు సావిత్రి. పొగడ్తలు ప్రశంసల నిషా నీబుర్రలో వుంది. హైక్లాస్ లేడీస్‌తో తిరుగుతున్నానన్న గర్వం నీ మనసులో తాండవిస్తుంది. అంతేగానీ, తల్లిదండ్రులు చనిపోయిన దగ్గర నుండి నన్ను చదివించి, ఉద్యోగస్తుడిని చేసిన అక్కబావల ఋణం తీర్చుకోవాలని నేను చేస్తున్న హెచ్చరిక నీతలకెక్కడం లేదు." అన్నాడు రామారావు.

సావిత్రి చాలా ఛీత్కారంగా చూసింది రామారావుని. ఆ చూపులో చెప్పలేని కోపం, వర్ణింప వీలులేని అలక్ష్యం వున్నాయి.

"అక్కబావల ఋణం తీర్చుకోవాలను కుంటే వాళ్ళదగ్గరే వుండి వ్యవసాయం చేసుకొని బ్రతకాల్సింది- వాళ్ళ అమ్మాయిని పెళ్ళి చేసుకొని వాళ్ళ పశువులు కాసుకొని పడి ఉండవలసింది! ఇదిగో ఇదే ఆఖరిసారి చెప్పడం—ఇంకోసారి అక్కబావల ప్రస్తావన తీసుకురాకండి; మీకు అంతగా ప్రేమ ఎక్కువయితే నెలకో వందో యాభయ్యో పంపండి, నేను వద్దనను." అని విసురుగా లోనికి వెళ్ళిపోయింది సావిత్రి.

కోపంతో పళ్ళు పటపట కొరికాడు కాని మరుక్షణంలోనే ఏమీ చేయలేని బేలతనం ఆవహించింది రామారావుని.



తను చదువుతున్నంత కాలం ఎంతో సహాయం చేశాడు బావ. అక్క సంగతి వేరే చెప్పనక్కర లేదు. కాని సంవత్సరం క్రితం పక్షవాతం వచ్చి బావకాలు, చెయ్యిపడిపోయాయి. తననే కొడుకుగా భావించుకొని బ్రతుకుతున్నారు ఆ ఇద్దరూ- లక్ష్మి ఒక్క మూడు సంవత్సరాలు ముందు పుట్టి వుంటే ఎవరికీ ఏబాధ ఉండకపోను! లక్ష్మి తన అక్క కూతురు. తన పెళ్లి నాటికి లక్ష్మి మరీ చిన్నదిగా వుండటము వలన వేరే

సంబంధం చేసుకోవాల్సి వచ్చింది-బావ రోగగ్రస్తుడైన తరువాత లక్ష్మి పెళ్లి బాధ్యత కూడా తనమీదే పడింది. మంచి సంబంధం కుదిరి ఉత్తరం వ్రాసేవరికి డబ్బు జాగ్రత్త చేయమంది అక్క.

సీటుగా ముస్తాబై ముందుగదిలోకి వచ్చింది సావిత్రి.

"భర్తలు వదిలేసిన భార్యలు కోసం ఒక వసతి గృహం నిర్మిస్తున్నాం. దానికోసం విరాళ సేకరణ ఈరోజు నుండి ప్రారంభిస్తున్నాం. బ్యాంకులో మీపేర మూడువేలు వున్నాయి గదా! వెళ్ళి డ్రా చేసి తీసుకు రండి. మామండలి సభ్యులంతా తీసుకు వస్తాము. మీ చేత్తోనే వాళ్ళకా డబ్బు ఇవ్వండి" అంది సావిత్రి.

ఆమె మొండి తనానికి రెప్పలు కదల్చకుండా విభ్రాంతితో సావిత్రిని చూస్తున్నాడు రామారావు.

"ఇంట్లో మగవాళ్ళను లెక్కచేయకుండా ప్రవర్తిస్తున్నామని ఎవరో అమధ్య కూశారు. అందుకే ప్రతీ మెంబరు తన శ్రీవారి చేత విరాళం ఇప్పించడానికి నిర్ణయించుకున్నాం" అంది సావిత్రి.

"ఎవరిచ్చినా మూడువేలు విరాళంగా ఇవ్వడం మన తాహతుకు మించిన పని, అనవసరం. పరుగెట్టే పాలు త్రాగుతున్నావు. నీకు బుద్ధి, జ్ఞానం ఏమాత్రం వున్నా ఇంట్లో కూర్చో. లేకపోతే నీఇష్టం" అన్నాడు రామారావు.

"నన్ను మళ్ళీ బ్రెయిన్ వాష్ చెయ్యకండి. వాళ్ళు వచ్చాక ఏమాత్రం గొడవ జరిగినా నేను సహించను. ఆ మాత్రం స్వేచ్ఛ, స్వాతంత్ర్యము నాకూ వుండాలి. నేను వెళ్తున్నాను- డూప్లికేట్ పట్టుకెళ్తున్నాను- ఎక్కడికైనా వెళితే తాళం వేసుకొని వెళ్ళండి" అంటూ జవాబుకైనా ఎదురు చూడకుండా చెప్పులు టక టక లాడించుకొని వెళ్ళిపోయింది.

కుర్చీలోంచి లేచి బట్టలు వేసుకున్నాడు రామారావు. పాస్‌బుక్కు కోసం పడక గదిలోకి వెళ్ళి సావిత్రి

## స్వపరిచయం

శ్రీకాకుళం జిల్లా [illegible] గ్రామంలో [illegible] పుట్టాను. మా నాన్న దీర్ఘాశి [illegible] నేను [illegible] పనిచేస్తున్నాను. [illegible] గవర్నమెంటు జూనియర్ కాలేజి [illegible] లెక్చరర్ [illegible] మొట్టమొదటి [illegible] [illegible] ప్రారంభించాను. [illegible] కొన్ని కథలు, ఒక [illegible] వున్నాయి. [illegible] శిల్పంతో, వాస్తవానికి దగ్గరగా వుండి [illegible] ప్రయోజనమున్న కథలు వ్రాయాలని పట్టుదల.

—దీర్ఘాశి విజయభాస్కర్,
చింతపల్లి

సూట్కేసు తెరిచాడు. పాసుబుక్కు తీస్తుంటే మహిళా మండలి ప్రింటు చేయించిన బుక్‌లెట్ ఒకటి చేయి జారింది. దానిలోంచి ఉత్తరం జారి క్రింద పడింది. అడ్రసు చూసాడు- తనపేరునే వచ్చింది. ఆతృతగా చదివాడు. తనకు అక్క వారం రోజుల క్రితం వ్రాసిన ఉత్తరమది. లక్ష్మికి మంచి సంబంధం వచ్చినట్టు డబ్బు సర్దుబాటు అయితే ముహూర్తాలు పెట్టుకోవచ్చని వ్రాసింది. డబ్బు సాయం చేయమని ఎంతో దీనంగా ప్రాధేయపడుతూ వ్రాసింది. బావ, కూతురికి పెళ్ళి చేసే స్థితిలో లేడని రాసింది-మామయ్యవైనా, తండ్రివైనా నీవే అని వ్రాసింది. నా ఆడజన్మ, బావ అవిటితనం మరచిపోవద్దని వ్రాసింది- ఈ ఒక్క సాయం చేస్తే ఏడేడు జన్మలు ఋణపడి వుంటానని వ్రాసింది.

రామారావు కళ్ళు చెమర్చాయి. ఒక నిర్ణయానికి వచ్చాడు. పాసుబుక్కు జేబులో పెట్టుకొని, ఇంటికి తాళం వేసి బయట కొచ్చాడు.

సాయంత్రము నాలుగు గంటలుకి సావిత్రి పది మందిని వెంటబెట్టుకొని వచ్చింది. ఇంట్లో అందరినీ కూర్చోబెట్టి కాఫీ టిఫిన్లు తయారు చేసి ఇచ్చింది. అందరూ నవ్వుతూ, సరదాగా కాలక్షేపం చేస్తూ రామారావు రాక కోసము ఎదురు చూస్తున్నారు.

"మావారిది మరీపిచ్చి. మీరు వస్తున్నారని చెప్పాను, అంతే... ఏవో తీసుకురావడానికి మార్కెట్టుకు వెళ్ళి వుంటారు" అంది సావిత్రి. ఎదురు చెప్పని భర్త దొరికినందుకు సావిత్రి అదృష్టాన్ని సబ్జెక్టుగా తీసుకొని తలా రెండు నిమిషాలు మాట్లాడారు- సంతోషంతో సావిత్రి ఉబ్బి తబ్బిబ్బయ్యింది.

ఇలా ఆహ్లాదంగా గంట గడిచింది. ఎప్పటికి రామారావు రాకపోవడంతో అందరికీ విసుగు కలుగుతోంది.

సావిత్రికి కూడా అనుమానం ఎక్కువైంది. డబ్బు తెచ్చి ఇంట్లోపెట్టే, తను ఉండడము ఇష్టము లేక తప్పుకున్నాడేమో!

వెంటనే పడక గదిలోకి వెళ్లి సూట్కేసు వెదికింది- డబ్బులేదు-పరుపు క్రింద, అల్మారాలో ప్రతిచోటు వెదికింది, కాని ఒక్కపైసా కూడా కనిపించ లేదు.

అందరూ తన చర్యల్ని హేళనగా చూస్తున్నట్టు భావన రాగానే కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి. ఎలాగో తనని తాను తమాయించుకుంది. మళ్ళీ నిబ్బరంగా మారింది. ఏంమనిషి ఇతను? ఈసారి తన మాటకు ఎదురు చెప్పకుండా, తను గీసిన గీటు దాటకుండా కట్టడి చేసుకోవాలి-మళ్ళీ ఇలాంటి వెధవ వేషాలు వెయ్యకుండా ఆ జన్మాంతం గుర్తుండే గుణపాఠం చెప్తాను-'అనుకుంటూ ముఖమంతా నవ్వు పులుముకొని పడక గదిలోంచి నట్టింట్లోకి రాబోయి ఆగింది. ఆగి టేబిలుపై రెపరెప లాడుతున్న కాగితాన్ని చూసింది. వణుకుతున్న చేతులతో ఆ కాగితాన్ని తీసి చదివింది.

"మా అక్కకి సహాయం చేయడమే కాకుండా ఆమెకు పూర్తి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కలిగించడానికి వెళ్తున్నాను. లాంగ్‌లీవ్ పెట్టి తర్వాత ట్రాన్సువర్‌కి ట్రై చేసుకుంటాను. మనసు మారితే రావచ్చు," అని వుంది. వారం రోజుల క్రితం వచ్చిన ఉత్తరం సంగతి గుర్తు వచ్చింది. గబగబ ఉత్తరం కోసం సూట్కేసంతా వెతికింది. ఉత్తరం కనిపించలేదు. నిశ్చేష్టురాలైపోయింది. మండలి సభ్యులంతా బిలబిల సావిత్రి దగ్గరకు వచ్చారు. ఆమె చేతిలోని కాగితం చదివి తెల్లబోయారు. ఉచితరీతిలో సానుభూతి ప్రకటించి, ఒక్కొక్కరూ వెళ్తున్నారు. అలా వెళ్తున్న వారిని కన్నీటి తెరల్లోంచి చూస్తోంది సావిత్రి.

కాని వాళ్ళు అనుకుంటున్న మాటలు మాత్రం వినిపించడం లేదామెకు.

"మన వసతి గృహం లో సావిత్రినే మొట్టమొదట చేర్చవలసి ఉంటుందేమో" అంది మండలి అధ్యక్షురాలు. ఆ జోకుకి అంతా గొల్లుమన్నారు- సావిత్రి కూడా గొల్లుమంది. ●

అమెరికా తెలుగుల హృదయ స్పందనం
తెలుగు కళా సమితి సభా ప్రవేశం
తెలుగు జ్యోతి పరనా వైభవం

## గాయాల గ్రంథాలయం

ఎంత వింత హృదయం
 ఎన్ని వెతల నిలయం
తడి ఆరని సడి చేయని
గాయాల గ్రంథాలయం

వగచి వగచి వొకమారు
కొండ బరువు తూగుతుంది.
వలచి వలచి వొకమారు
వసుధనంత మోస్తుంది.

వలపు తలపు తాకగానే
తోటలాగ పూస్తుంది.
తలపు తలుపు మూయగానే
వొంటరిగా విలపిస్తుంది.

మురళించిన వేణువై
మధుసుధ వొలుకుతుంది
కెరలించిన భీరువై
హృది గదిని చేరుతుంది.

—మైత్రేయ

— ఆంధ్రజ్యోతి నుండి.


Century 21
REALTOR MLS
ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*



## భారతంలో చిన్నకథలు



ప్రయాగ రామకృష్ణ

## కర్ణుడు

కుంతీదేవి యదు వంశీయుడైన శూరసేనుని కుమార్తె. కుంతిభోజుని దత్తపుత్రిక. కుంతి భోజుని ఇంటిదగ్గర పెరుగుతున్న రోజులలోనే కుంతి దుర్వాస మహర్షిని సేవించి ఆయన అనుగ్రహానికి పాత్రురాలైంది. అప్పుడాయన ఆమెకో మంత్రం ఉపదేశించి ఆ మంత్ర జపంతో ఏ దేవతను ఆహ్వానిస్తే ఆ దైవం వచ్చి సంతానం అనుగ్రహిస్తారని చెప్పాడు.

ఒకనాడు కుంతి ఆ మంత్రం జపించి సూర్యుని ఆహ్వానించింది. సూర్యుడు దివ్యతేజస్సుతో ఆమె ఎదుట సాక్షాత్కరించాడు. కుంతి భయపడిపోయి "స్వామీ! నన్ను మన్నించండి. ఆకతాయితనంతో మహర్షి మంత్ర ప్రభావం చూద్దామని పిలిచాను. క్షమించి మీరు వెళ్ళిపోండి" అంది. సూర్యుడు నవ్వి, "కుమారీ! మంత్రశక్తి వృధా కాదు. నువ్వేమీ భయపడకు. నావల్ల కలిగే కుమారుడు సహజ కవచకుండల శోభితుడై, మహాదాతగా, తేజో శౌర్య గాంభీర్య ధైర్యాలలో తనకు తానే సాటిగా ప్రఖ్యాతుడవుతాడు" అంటూ కుంతిని సమీపించాడు. ఫలితంగా ఆమెకు ఒక కుమారుడు కలిగాడు. అతనే కర్ణుడు.

కన్యాత్వానికి అపప్రథ వాటిల్లుతుందన్న భయంతో కుంతి ఆ పసివాణ్ణి గంగలో విడిచింది. నదీ ప్రవాహంలో కొట్టుకుపోతున్న ఆ బాలుణ్ణి అధిరథుడనే సూతుడు, అతని భార్య రాధ పెంచి పెద్దవాణ్ణి చేశారు.

ఊహ తెలిసిన దగ్గర్నుంచి ఎవరు ఏది దానం అడిగినా లేదనకుండా ఆ బాలుడు సంతృప్తి పరచి పంపుతున్నాడు. కర్ణుని దాన గుణం జగద్విఖ్యాతమవుతోంది.

తన కుమారుడైన అర్జునుడికి ఈ రాధేయుడి వల్ల ముందు ముందు ఆపద రాబోతోందని గ్రహించిన దేవేంద్రుడు ఒకనాడు ఒక పేద బ్రాహ్మణుడి వేషంలో కర్ణుని దగ్గరకు వెళ్ళి అతని కవచకుండలాలు దానం ఇమ్మని అర్థించాడు. ఇలాంటి మోసమేదో జరుగుతుందని సూర్యుడు ముందే ఊహించి, "దేవేంద్రుడు విప్రరూపంలో వచ్చి నీ కవచ కుండలాలు ఇమ్మంటాడు. అవి మాత్రం ఇవ్వకు" అని కుమారుణ్ణి హెచ్చరించాడు. సహజ దానశీలి కర్ణుడు తన ప్రత్యర్థి అర్జునుడికి మేలు జరుగుతుందని తెలిసినప్పటికీ జంకలేదు. వెంటనే కత్తితో కోసి తన కవచ కుండలాలు ఇచ్చేశాడు.

దేవేంద్రుడు దిగ్భ్రాంతిచెంది వరం కోరుకొమ్మనగా ఆ పసివాడు "దేవరాజా! ఎంతటి శత్రువునైనా సరే అవలీలగా చంపగల మీ శక్తి ఆయుధం అనుగ్రహించండి" అని అడిగాడు.

"ఓ! అలాగే తీసుకో. కాని ఒక్కమాట. యుద్ధంలో నీ వీ శక్తిని ప్రయోగిస్తే ఎటువంటి వాణ్ణయినా సరే యిది సంహరిస్తుంది. అయితే ఆ శత్రువెవరో ఒక్కణ్ణే చంపాలి; మరుక్షణం మళ్ళీ ఈ ఆయుధం నా దగ్గరకు వచ్చేస్తుంది" అని చెప్పి ఇంద్రుడు అంతర్ధానమయ్యాడు.

ఇలా జరుగుతుండగా దుర్యోధన సోదరులూ, పాండవులూ ద్రోణుడి వద్ద ధనుర్విద్య నేర్చుకున్నారు.

వారి శక్తిని పరీక్షించడానికి ద్రోణాచార్యులవారు ఒకనాడు పోటీలు నిర్వహించారు. ఆ పోటీలు చూడటానికి హస్తినాపురంలోని జనమంతా వచ్చారు. అందరిలోకి అర్జునుడు చూపిన ధనుర్విద్యా కౌశలం ప్రేక్షకులను అమితంగా ఆకర్షించింది. ద్రోణుడు ప్రియశిష్యుడ్ని గాఢాలింగనం చేసుకున్నాడు. దుర్యోధనుడు ఓర్వలేకపోయాడు. ఇంతలో కర్ణుడు మత్తగజంలా అడుగులు వేస్తూ సభామధ్యానికి వచ్చి: "అర్జునా! ఈ పాటి విద్యలు నేనూ ప్రదర్శించగలను. కావాలంటే అంతకంటే గొప్ప విద్యలు కూడా చేసి చూపిస్తాను. ధైర్యముంటే ముందుకురా" అని సవాలు చేశాడు.

ఆ మాటలు వినగానే నిశ్చేష్టులయ్యారు ప్రేక్షకులు. అసూయతో రగిలిపోతున్న దుర్యోధనుడి మనస్సు మాత్రం ఆనందంతో పరవళ్ళు తొక్కింది. కర్ణుణ్ణి కౌగలించుకుని "సెభాష్" అని భుజం తట్టాడు. అయితే కృపాచార్యుడు కర్ణుణ్ణి చూసి, "నాయనా! ద్వంద్వ యుద్ధానికి దిగేవారి కులశీలాలు సమానం కావాలి. అర్జునుడు పాండురాజ నందనుడు; కుంతీ కుమారుడు; కురువంశీయుడు. మరి నువు ఏ రాజ వంశానికి చెందినవాడవో, నీ తల్లి దండ్రులెవరో చెప్పి ముందుకు రా. కులం, కులాచారం తెలియందే రాజకుమారులు సమ యుద్ధం చెయ్యరు" అన్నాడు.

ఆ మాటలు వినగానే కర్ణుడు తలవాల్చుకున్నాడు.

అప్పుడు దుర్యోధనుడు లేచి, "ఆచార్యా! మీరు ఆదేశించినట్లు కర్ణుడు రాజయితే తప్ప అర్జునుడితో యుద్ధానికి దిగడానికి అవకాశం లేకపోతే ఈ క్షణమే కర్ణుణ్ణి నేను రాజును చేస్తాను" అని ప్రకటన చేశాడు. అవెంటనే పవిత్ర జలాలు, రత్న కిరీటం, హారాలతో కర్ణుణ్ణి అంగరాజ్యానికి ప్రభువును చేశాడు.

సంతోషం పట్టలేక కర్ణుడు సుయోధన చక్రవర్తిని గాఢాలింగనం చేసుకుని, "ఈ జీవితం మీకు అంకితం చేస్తున్నాను. మీ ఆజ్ఞ నాకు ఎల్లవేళలా శిరోధార్యం" అని వినయంగా అన్నాడు.

కొడుకు రాజయిన సంగతి తెలుసుకుని సూతుడు వచ్చాడక్కడికి. కర్ణుడు సింహాసనం దిగి వచ్చి పితృ భక్తితో నమస్కరించాడు.

భీమసేనుడు ఇది చూసి హేళనగా "ఓహో! నువ్వు సూత పుత్రుడవా! ఇంకేం! కొరడా చేతపట్టి గుర్రాలు తోలు! అర్జునుడితో యుద్ధమేం చేస్తావు!" అన్నాడు.

సభలో కలకలం బయలుదేరింది. సూర్యాస్తమయం కావడంతో వెలుతురు కూడా తగ్గింది. ఆ నాటికి విద్యా ప్రదర్శన కూడా ఆగింది. కర్ణుని చెయ్యి పుచ్చుకుని దుర్యోధనుడు నిష్క్రమించాడు.

— ఆంధ్రజ్యోతి కి కృతజ్ఞతలతో


## Professional Quality Transfer of VIDEO TAPE through

# DIGITAL SYSTEM

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

## R.K. VIDEO DUB INC.

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377

CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)

IN N.Y. STATE, CALL

(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757

IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181

Ask for Rita or John

IN FLORIDA, CALL (305) 372-9443



# PAUL R. RAJAN

## ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

ABOUT OUR RELIGION

# HINDU MARRIAGE
## Part I - The Religious Aspect

Venkata N. Kanumalla, Ph.D.
Flusing, New York.

There are three very important steps in the Hindu marriage, viz., the Kanyādāna (the giving away the bride in charity to the bridegroom), the Māngalyam (the tying of the three knots round the bride's neck) and the Saptapadi (the bridegroom's walking the bride holding her big toe of her right foot)........In the case of KANYĀDĀNA, the two important verses rendered are

1. Dasanām purvesham, Dasanām Pareshām - Ātmascha, Ēka vimsati kula Uddhāranadvārā, Nitya niratisaya Sāsvata Vishnu lōka Avāpyartham - Mahā Vishnu Prītyartham Kanyādānam Karishye.
2. Kanyām, Kanaka Sampannām, Sarvābharana bhūshitām, Dāsyāmi Vishnavetubhyam Brahmalōka chikīrshaya.

By giving away the bride in charity, the parents of the bride are expecting ten generations of their forefathers, their own generation and ten of their generations to follow ( a total of twenty generations) to attain salvation and permanent residence in the world of Mahāvishnu. This act of charity is performed to please the Supreme Lord, Mahāvishnu. This charity should be done in good spirit. The bride should possess some qualities. She is called Kanya, meaning a girl in her teens and a virgin. Therefore, pre-marital sex is ruled out in Hinduism and the associated marriage celebrations. When such a virtuous bride is given in marriage only, they can expect the results and that marriage should be performed, only to please Mahāvishnu.

The second verse says that the bride, who is a virgin, along with gold and beautifully decorated with all the jewelry is given away to the bridegroom, who is considered to be Vishnu at that very moment of receiving that bride in charity, and the parents in doing so are expecting to reach the highest world of Brahman. (Brahman is the impersonal energy of Nārāyana and should not be mistaken to the creator, the four-faced Brahma). It is the cusom and ritualistic prescription that the bride is given away with gold and jewelry and from that started the present day evil practice of demanding dowry by the parents of the bridegroom. It is nowhere mentioned that the parents of the bridegroom can demand the gold and jewelry or dowry. It is the parents of the bride that give whatever they could, not as a condition, but out of love. The bridegroom is considered at that moment as "Lakshminarayana SwarupāyaVarāya because whatever charity is undertaken, should be done only to please Lord Nārāyana, as mentioned in Bhagavad Gita, Chapter 9.

The next important aspect of marriage is MĀNGALYA DHĀRANA (tying the three knots with a string having a small piece of gold around the neck of the bride.). The bridegroom is supposed to say the following verse: "Māngalyam Tantunānena mama jeevanahetunā,
Kanthē badhnāmi Subhagē Tvam jeeva Saradassatam."

The bridegroom is tying the knots around the neck of the bride to have a life for himself (for there is no life without a wife). He also addresses the bride as Subhagē ( a divinely person having all auspicious qualities) and he blesses her to live for a hundred years, enjoying all happiness (signified by the word Sarat, the enjoyable time).

The last important part of the marriage is SAPTAPADI, which means seven steps. In a big plate spread with rice, seven nuts are placed and the bridegroom should hold the big toe of the right foot of his wife (by now they are already married) and make her walk seven steps on the nuts. The verse here is "Ēkam ishēm vishnu stvām anvētu,- Dvēvūrjē vishnu Stvām Vūtu,- Trīni vratāyi vishnu stvām yētu, - Chatvāri mayōbhavāya vishnu stvām yētu, - Panchapa Subhyah vishnustvām yētu, - Shat Rutubhyah vishnu stvām yētu, Sapta Saptabhyām Hotrābhyām vishnu Stvām yētu." With these seven steps, he and she should transcend all the seven worlds above and reach, with each step they are taking, the eternal abode of Lord Vishnu. They are supposed to enjoy their happiness during the fertile period in her life to get children and they should also perform some fire sacrifices to reach the supreme Lord Vishnu in the Satya Lōka, which is the seventh world. (They are - Bhū Lōka, Bhuvar Lōka, Suvar Loka, Mahar Lōka, Jana Lōka, Tapō Lōka and Satya Lōka.) Whateverthey do in their future married life should be an offering to Lord Vishnu. They should search, in each step they are taking in their future lives, for the Lord Vishnu.

So say our scriptures about the flory of our Hindu marriage and one should never mistake the deep religious aspect our tradition as another "social acceptance and license for prosti-prostitution" as Swami Vivekananda once said. The man and woman should help each other.

## 'తెలుగు కళాసమితి' న్యూజెర్సీ ఆధ్వర్యాన 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వార పత్రిక నిర్వహిస్తున్న 1986 ఉగాది మినీ కథల పోటీ ఫలితాలు

అమెరికాలో నివసిస్తున్న తెలుగువారు తమ మాతృభాషమీద ప్రేమతో తెలుగు రచయితలు, రచయిత్రులుపై అభిమానంతో వారిని ప్రోత్సహించడానికి "ఆంధ్రజ్యోతి" సచిత్ర వార పత్రిక ద్వారా మినీ కథల పోటీని నిర్వహిస్తున్న విషయం ఎల్లరెరిగినదే. తెలుగు కళాసమితి, న్యూజెర్సీ ఆధ్వర్యాన వెలువడే హోమ్ మాగజైన్ తెలుగుజ్యోతిలో ఈ బహుమతి 12 కథలూ నెలకు ఒక కథ చొప్పున 12 మాసాలు అక్కడ పునర్ముద్రితమవుతాయి.

"ఆంధ్రజ్యోతి" సచిత్ర వార పత్రికలో ఒక్కొక్క కథకి రు.250/- చొప్పున బహుమతులు గెలుచుకున్న 12 కథలూ వరుసగా ప్రకటించి అనంతరం న్యూజెర్సీ నుంచి వెలువడే తెలుగుజ్యోతి పత్రికలో మాసం మాసం ఒక కథ చొప్పున పునర్ముద్రితమవుతాయి. బహుమతులు గెలుచుకొన్న రచయిత(త్రు)లకు వేరే తెలియపరచడం లేదు.

### 250 రూపాయిలు గెలుచుకొన్న 12 కథలు

1. సంగీత జ్ఞానము — శ్రీగిరిరాజువిజయలక్ష్మి-హైదరాబాద్
2. ఇగిరి పోనిగంధం — కె. గోదావరిశర్మ-కాకినాడ
3. జ్ఞానం — పులిపాక శ్రీరామచంద్రమూర్తి-విజయనగరం
4. గోడ — కొచ్చర్లకోట వెంకటసుబ్బారావు-విజయవాడ
5. తదనంతరం — డాక్టర్ కె.నిర్మలాదేవి-తెనాలి
6. తెలుగు బస్సు — ఐ. కవిత-అనకాపల్లి
7. కిటుకు — బులుసు జి. ప్రకాశ్-విజయనగరం
8. శాంతివేసినమాటప్రశ్న — వి.వి.సుబ్రహ్మణ్యం శర్మ-పులివెందుల
9. ఒరేయ్! చెరపకురా చెడేవు! — జె.స్వర్ణలత-రాజమండ్రి
10. ఏ జోహై జిందగీ — శివల జగన్నాథరావు-విశాఖపట్నం
11. చాటపెయ్య — కొంపెల్ల విశ్వం-మద్రాసు
12. దీవెన — కె.సాలభాస్కరి(పుష్యమి) మోహన్‌కళ్యాణ్(మహారాష్ట్ర)

### నూరు రూపాయిల కన్సొలేషన్ బహుమతి పొందిన 6 కథలు

1. అంటు — బొడ్డ కూర్మారావు-విశాఖపట్నం
2. ఆర్గుమెంట్ — బండారు లక్ష్మి-ధవళేశ్వరం
3. పోలిక — మహీధరరామశాస్త్రి-రూర్కెలా
4. కాదనడం కష్టం — అవసరాల రామకృష్ణారావు-బాలంగీర్
5. కుక్కపిల్ల! అగ్గిపుల్ల! సబ్బుబిళ్ళ! — రాళ్ళబండి నరసింహారావు-గద్వాల
6. లే(డీస్) లెఫ్ట్! — దేవరకొండ గంగాధర రామారావు-తణుకు

తెలుగు కళానమితి న్యూజెర్సీ వారి మినీ కథల పోటీకి 1290 కథలు పరిశీలనకు వచ్చాయి. లబ్ధ ప్రతిష్ఠుల నుంచి కొత్త రచయితల వరకు ఎంతో ఉత్సాహంతో పాల్గొని యీ పోటీని జయప్రదం చేసిన వారందరికీ మా ధన్యవాదాలు, ఉగాది శుభాకాంక్షలు.

—ఎడిటర్

పోటీకి వచ్చిన ఇన్ని కథలను పరిశీలించి బహుమతులను నిర్ణయించిన శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ గారికి, నిర్వహణలో సహకరించిన ఆంధ్రజ్యోతి అధిష్ఠాన వర్గానికి కృతజ్ఞతలు ... తె. క. స.


*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

**FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL**

**RAMESH SAKARIA**

**FUTURES TRAVELS INC.**

IATA ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
Office (212) 532-2180 • Res. (212) 343 1379 eve
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# రిఫ్రాక్షన్స్ - సీయస్సే మురళి. MINEOLA, N.Y.

మిస్టర్ రాజ్ K. రావూరు
అమెరికాలో వుంటారు
పదేళ్ళ క్రితమే వారు
ఇండియాను వదిలొచ్చారు

మిస్టర్ రాజ్ K. రావూరు
బాగా చదువుకున్నారు
మాంఛి కొలువులో కుదిరారు
చిటారు కొమ్మకు ఎదిగారు

చక్కటి పెళ్ళాం కలవారు
నగలూ నట్రా కొన్నారు
ఇద్దరు పిల్లలు కలిగారు
ఇల్లూ గట్రా కొన్నారు

మిస్టర్ రాజ్ K. రావూరు
ఓ తెలుగు పల్లెలో పుట్టారు
వీధి బళ్ళలో చదివారు
తిండికి తిప్పలు పడ్డారు

చిన్నతనంలో వారు
చిరిగిన బట్టలు కట్టారు
కాలినడకనే తిరిగారు
రొంపి రొచ్చూ తొక్కారు

కష్టజీవులను - నష్టజాతకులను
ముష్టివాళ్ళను - కుష్టువాళ్ళనూ
రెక్కాడినా డొక్కాడని వాళ్ళను
ఎక్కడ పడితే అక్కడ చూసి
ఎంత పేద దేశమని వగచేవారు

మిస్టర్ రాజ్ K. రావూరు
ఈ మధ్యకాలమే ఓ మారు
దేశం వెళ్ళి తిరిగారు
గర్వంగ తలెత్తుకొచ్చారు

ఢిల్లీలోన ప్లేను దిగారు
ఎరిగిన వారు ఎదురొచ్చారు
కష్టమ్సులోన తప్పించారు
డాలర్లు ప్రియంగ మార్పించారు

కారొకటి బాడుక్కి కట్టించారు
ఆగ్రా - గీగ్రా, కాష్మీర్ - గీష్మీర్
మైసూర్ - గీసూర్, అజంత - గిజంత
విలాస యాత్రలు వెళ్ళొచ్చారు

ఎక్కడ చూసే అక్కడ వారు
మారుతి కారే - గీరుతి T.V.
టెల్లీఫోను - గ్రీను లాను
వి సి ఆరూ - కంప్యూటరూ
ఇంటింట్లోను కుకింగ్ రేంజ్‌లూ
ప్రతి ఊళ్ళోను తాజ్ మహళ్ళూ
ఊరికొక్కటీ ఏరోపోర్టు
పార్లమెంటులో రాకుమారుడూ
రాష్ట్రంలోన రాజర్షి
అధునాతన ఆధ్యాత్మిక
సాంకేతిక సాంస్కృతిక
రంగాలలో - ఈ రంగ రంగ
వైభోగ మభంగమే తెరంగున
తాళుదునని తటకిట కిటతట
తళాంగు తధికిణతోం యను
ఆనంద హృదయులై మురిశారు
ఆవేశ వదనులై కదిలారు

మిస్టర్ రాజ్ K. రావూరు
సభలో సంగతి వివరించారు
హర్షం వర్షం కురిసింది
భారత హృదయం ఉబికింది

రాకుమారులకు జిందాబాద్
రాజర్షులకు జిందాబాద్
భారత దేశం జిందాబాద్
ధార్మిక రాష్ట్రం జిందాబాద్

పేదోళ్ళంతా ఏమయ్యారు
నిలదీశా రొక కవిగారు
అప్రస్తుతమని అరిచారు
మిస్టర్ రాజ్ K. రావూరు

నలభై కోట్ల జనానికింకా
తిండికి కరువని విన్నానే
కట్టు బట్టకూ నోచేలేదనీ
కళ్ళారా కని వున్నానే
(అబద్ధం.... అబద్ధం.... 39 కోట్లే)

పల్లెటూళ్ళలో బ్రతక జాలక
పట్టణాలకూ తరలి వచ్చిన
కూలి జనాలూ కుళ్ళ వాడలన్
బ్రతుకు బండలై చేస్తున్నారే
(ప్రచారం - ఉత్త ప్రచారం)

ఆడపిల్లలూ మానమమ్మగా
మనుషులు కొందరు నెత్తురమ్మగా
చిరుత లెందరో శివకాశి చేరగా
అధ్వాన్నమ్మైన అడుగు బ్రతుకులూ
(కర్మ బాబూ కర్మ)

బాలుకవీ నీ బాట భారతం
పెరుగుతున్న మన ప్రగతి నెరుగవు
ఎపుడూ పాడే పాత పాటలే
అఘోరించక పొమ్మన్నారు

అసలు రహస్యం ఎరుగవు నువ్వు
పాప్యులేషను - పాప్యులేషను
పిల్లల మీదా పిల్లల కంటూ
కల్లూ సారాయ్ తాగేస్తుంటే
కూలీ నాలీ చేస్కోకుండా
కాళ్ళు జాపుకుని కూర్చుంటేను
ఎవ్వరు మాత్రం ఏం చేస్తారు?
దరిద్ర జాతుల సమృద్ధి కోసం
దేశోద్ధతిని వారిస్తామా
గర్జించారు రావూరు
(అదీ మాట! అలాగడగండి)

అదృష్టమ్మూ పైకెగదోస్తే
బుద్ధి బురదలో కీడ్చే వాళ్ళను
ఉద్ధరించగల రెవరంటూ
గద్దించారాక సరదారు

ప్రతి దాంట్లోను రిజర్వేషనే
పేదలదే కద అసలా నేషన్
ఇంకా ఎందుకు యీ కమ్మోషన్?
ఉరిమా రింకొక బహదూరు

చేతి కున్నవి ఐదూ వేళ్ళు
అన్నిటి నిడివి ఒకలాగుందా
